నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30^{0}
కనిష్ఠం 17^{0}

మెదక్

మంగళవారం 2, జనవరి 2018 ntnews.com పేజీలు 16



ముఖ్యమంత్రి కేసీఆర్‌ను డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు సోమవారం ప్రగతి భవన్‌లో కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

- మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

భూ రికార్డుల... ప్రక్షాళన పరిపూర్ణం

- 100 శాతం భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి
- జిల్లాలో 391 రెవెన్యూ గ్రామాలు
- 9 లక్షల 4 వేల 337 సర్వే నంబర్లలో సర్వే పూర్తి
- భూ విస్తీర్ణం 6 లక్షల 61 వేల 722 ఎకరాలు
- అన్‌సెటిల్‌మెంట్ భూమి లక్షా 82వేల 281 ఎకరాలు
- పెండింగ్ సర్వే నంబర్లు 2లక్షల 50వేల 472
- 23,145 మంది రైతులకు పౌతీ భూ యాజమాన్య హక్కులు

వివాద రహిత భూ రికార్డులను రెవెన్యూ అధికారులు సిద్ధం చేశారు. జిల్లావ్యాప్తంగా వంద శాతం భూ రికార్డుల సర్వే పూర్తి కావడంతో ప్రక్షాళన పరిపూర్ణమైంది. ఒక భూమి ఇద్దరి పేర్లపై రికార్డులో నమోదై ఉండడం, పహాణీలో ఒకరి పేరు, కబ్జాలో మరొకరు ఉండడం, పాసు పుస్తకాల్లో ఒకరి పేరు వంటి తదితర సమస్యలన్నీ సమసిపోయాయి. జిల్లాలోని 391 రెవెన్యూ గ్రామాలకుగాను 9 లక్షల 4వేల 337 సర్వే నంబర్లలో సర్వే పూర్తి చేసినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఇందులో 6లక్షల 70,784 సర్వే నంబర్లు క్లియర్‌గా ఉన్నట్లు నివేదిక సిద్ధం చేశారు. 23,145 మంది రైతులకు పౌతీ భూ యాజమాన్య హక్కులు కల్పించగా 3,780 మందికి పెండింగ్ మ్యుటేషన్స్ చేశారు. 99,371 మంది రైతులకు క్లరికల్ మిస్టేక్స్(తప్పులు) సరిదిద్దారు. 35,143 మంది రైతులకు సంబంధించిన భూ విస్తీర్ణ తేడాలను సవరించారు. 1లక్షా 87వేల 289 సర్వే నంబర్లు భూమి లేని ఖాతాలుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 4,103 మిస్సింగ్ సర్వే నెంబర్లు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. మొత్తంమీద డిసెంబర్ 31 లోగా భూ రికార్డుల ప్రక్షాళన విజయవంతంగా పూర్తయింది. ఇక ఎకరానికి రూ.4 వేల చొప్పున ఆర్థిక సాయం అందించి అన్నదాతలను రాష్ట్ర సర్కారు ఆదుకోనున్నది.

- మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ



రైతులకు 1బీ ఫారాలు అందజేస్తున్న కలెక్టర్ భారతిహోళికేరి (ఫైల్)



8

కొత్త ఆశలతో.. సరికొత్త ఆలోచనలతో నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు స్వాగతం పలికారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువతీయువకుల కేరింతల నడుమ 'నూతన' వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. సోమవారం కొత్త సంవత్సరం, సెలవు కావడంతో జిల్లాలోని ఆలయాలు, పర్యాటక ప్రాంతాలకు జనాలు పోటెత్తారు. మహిళలంతా ఇండ్ల ముంగిట రంగవల్లులు వేయగా, యువత సోషల్ మీడియాలో వీడియోలు, మెసేజ్‌లు పంపుతూ ఉత్సాహంగా గడిపారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చందన దీప్తి కేక్‌ను కట్ చేసి నూతన వేడుకలు జరుపుకున్నారు.

9

- మెదక్, నమస్తే తెలంగాణ

'నూతనో'త్సాహం..





తూప్రాన్ గురుకుల పాఠశాలలో..

ఎంపీ 'కొత్త' బస

- విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ
- విద్యార్థులతో కలిసి భోజనం
- వేడినీటి సౌకర్యం కల్పిస్తామని హామీ
- విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు
- కేక్ కట్ చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

16

విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన టీఆర్‌వీకేఎస్ యూనియన్

మెదక్ మున్సిపాలిటీ : విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ఇవ్వడం సంతోషంగా ఉందని టీఆర్‌వీకేఎస్ యూనియన్ టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ బండారి భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన నమస్తే తెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేస్తుందని అన్నారు. ఇందుకు విద్యుత్ ఉద్యోగులు కూడా 24 గంటల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కరెంటు ఇబ్బందులు ఉండేవని ఆరోపించారు. వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేయడంతో రైతులు ఆనందంగా పంటలు పండిస్తున్నారని అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా మెదక్ జిల్లాలో విజయవంతం కావడంతో సీఎం కేసీఆర్ విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు.

వంజరి సంఘం అభివృద్ధికి కృషి

ఉమ్మడి జిల్లా వంజరి సంఘం అధ్యక్షుడు వెంకటేశం



వంజరి సంఘం అధ్యక్షుడు వెంకటేశం

రామాయంపేటరూరల్: జిల్లాలో వంజరి సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మెదక్ ఉమ్మడి జిల్లా వంజరి సంఘం అధ్యక్షుడు వెంకటేశం తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వంజరి సంఘాన్ని జిల్లా లో మరింత పటిష్టం చేయడానికి అన్ని మండలల్లో కమిటీలు బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కులస్థులు ఏకతాటిపైకి వస్తే ఏదైనా సాధించవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అన్ని కులాలకు న్యాయం చేస్తుందని, అలాగే తమ కులానికి కూడా న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజాంపేట మండల కేంద్రంలో వంజరి సంఘం భవన నిర్మాణానికి డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. అందుకు ఆమెకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు

మాజీ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్,నమస్తేతెలంగాణ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం నర్సాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతా రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ముషీరాబాద్‌లో ఉన్న ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటరమణారావు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌గుప్త, నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యంగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్, ఎంపీటీసీ నర్సింహులు, సర్పంచ్ జితేందర్‌రెడ్డి, ఉన్నారు.

వందశాతం భూసమస్యలు పరిష్కారం

తహసీల్దార్ విజయలక్ష్మి

చేగుంట: భూరికార్డుల ప్రక్షాళనతో భూసమస్యలు వంద శాతం పరిష్కారం చేసినట్లు చేగుంట తహసీల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. చేగుంట మండలంలోని సెప్టెంబర్15 నుంచి నిర్వహించిన భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా మండలంలోని 23గ్రామాల్లో 10రోజుల పాటు గ్రామ సభలు ఏర్పాటు చేసి రికార్డుల వివరాలను సేకరించారు. అనంతరం జిల్లాలోనే మొట్టమొదటిగా ఉల్లితిమ్మాయిపల్లి గ్రామంలో రాష్ట్రశాసనసభాల అంచనాలకమిటీ చైర్మన్ దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి డిసెంబర్13న రైతులకు 1బీ ఫారాలను అందజేశారు. దీంతో పాటు నార్సింగి మండలంలోని 7గ్రామాల్లో వంద శాతం పూర్తి అయినట్లు తహసీల్దార్ కృష్ణవేణి తెలిపారు.నార్సింగి మండంలోని 7గ్రామలకు సంబంధించిన భౌగోళిక విస్తీర్ణం మొత్తం 11,827ఎకరాలు,5,764మంది ఖాతాదారులు ఉండగా భూరికార్డుల ప్రక్షాళన అనంతరం11,797ఎకరాల 30గుంటల విస్తీర్ణంగా గుర్తించారు. 5,764 ఖాతాలకు గాను 5,291ఖాతాలు ఉన్నట్లు గుర్తించి సరిచేశారు. డిసెంబర్31వరకు పూర్తి చేసి అన్నిగ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసిన 1బీ ఫారాలను అందజేయడం జరిగిందన్నారు.అందుబాటులో లేని రైతులకు సంబంధించిన సర్టిపికెట్‌లు గ్రామ వీఆర్‌వో కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు తహసీల్దార్ విజయలక్ష్మి,కృష్ణవేణిలు తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ద్వారా నిజమైన సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే ఎకరాకు రూ. 4వేలు రెండు పంటలకు గాను రూ.8వేల రూపాయల సబ్సిడీ అందనుంది. భూరికార్డుల ప్రక్షాళనకు సహకరించిన రెవెన్యూ సిబ్బందికి, గ్రామాల ప్రజలకు,రైతులకు స్థానిక ప్రజాప్రతినిధులకు తహసీల్దార్‌లు విజయలక్ష్మి,క్రిష్ణవేణిలు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.




వల్లూర్‌లో రైతులకు సర్టిఫికెట్‌లను అందజేస్తున్న కలెక్టర్ భారతిహొళికేరి



రైతులకు సర్టిఫికెట్‌లను అందజేస్తున్న అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే రామలింగారెడ్డి (ఫైల్)

యాసంగి సాగుకు సింగూర్ నీరు

అందోల్, నమస్తే తెలంగాణ : యాసంగికి సింగూర్ నీటిని తప్పకుండా వదులుతామని.. రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని స్పష్టం చేసిన ప్రభుత్వం.. అందుకు అనుగుణంగా ముందడుగు వేస్తున్నది. ప్రాజెక్టులో 15 టీఎంసీల నీరు ఉండటంతో యాసంగి సీజన్‌కు నీరు అందుతుందో లేదోనన్న ఆందోళనలో ఉన్న రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించి, నీటిని వదిలేందుకు సిద్ధమైంది. యాసంగి సీజన్‌లో పంటల సాగుకు అవసరమైన నీటిని స్థానిక ఎమ్మెల్యే బాబూమోహన్ చేతుల మీదుగా మంగళవారం వదిలేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. సింగూర్ నీటిని సాగుకు అందించాలని ఎన్నో ఏళ్లుగా అందోలు, పుల్కల్ మండలాల రైతుల ఆశలు పెట్టుకున్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆ కలను సాకారం చేసింది. సింగూర్ నీటితో కాలువల ద్వారా అందోలు, పుల్కల్ మండలాల్లోని 92 చెరువులను నింపడంతో, ఆయా చెరువుల కింద నున్న సుమారుగా 10 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి రాగా, ఎన్నో ఏళ్లుగా బీడుగా ఉన్న భూములన్నీ సాగులోకి వచ్చాయి. గతేడాది యాసంగిలో అందోలు, పుల్కల్ మండలాల్లో కలుపుకుని 40 వేల ఎకరాలకు అవసరమైన నీటిని అందించారు. ఈ సారి కూడా సాగుకు అవసరమైన నీటిని అందించేందుకు ప్రాజెక్టు నుంచి 2 టీఎంసీల నీటిని వదిలేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇటీవల సింగూర్ ప్రాజెక్టులోని నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 14 టీఎంసీల నీటిని తరలించగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 15 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నేడు 2 టీఎంసీల నీటిని సాగుకు వదిలేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. సింగూర్ ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తక్కువగా ఉన్నప్పటికీ యాసంగి సాగుకు నీటిని అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందుకు చర్యలు తీసుకోవడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సింగూర్ ప్రాజెక్టు (ఫైల్)

వైద్యం.. ఆరోగ్యం భద్రం

- విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు
- సమగ్రంగా ఆర్‌బీఎస్‌కే అమలు
- కార్పొరేట్ దవాఖానలకు రెఫర్



పెద్దశంకరంపేట: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నది. బాలలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్నది. చిన్న పిల్లలు మొదలుకొని 18 ఏండ్ల పిల్లల వరకు అన్నిరకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నది. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించిన అనంతరం రోగమేదైనా బయటపడ్డా కార్పొరేట్ దవాఖానల్లో చికిత్స చేయిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద బిడ్డల కోసం ఆర్‌బీఎస్‌కే (రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం) పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వ హయాంలోనే ఈ పథకం ఉన్నప్పటికీ సరిగ్గా పట్టించుకోలేదు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం సిబ్బందిని నియమించి నిధులు మంజూరు చేసింది. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా చిన్నారులకు ఆరోగ్యపరంగా అండగా నిలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో తాత్కాలిక, దీర్ఘకాలిక వ్యాధులకు గుర్రై ఆర్థిక స్థోమత లేని నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు హైదరాబాద్‌లోని కార్పొరేట్ దవాఖానల్లో ఉచిత వైద్యం అందేలా రూపకల్పన చేశారు. పెద్దశంకరంపేట మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రతి రోజు ఒక పాఠశాలను ఎంపిక చేసుకొని వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. బాల, బాలికలకు గుండె, దంత సమస్య తదితర సమస్యల లోపాలు కనిపిస్తే వెంటనే జిల్లా దవాఖానతో పాటు హైదరాబాద్ కార్పొరేట్ దవాఖానలకు రెఫర్ చేస్తున్నారు. దీంతో పాటు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.



ఆరోగ్య పరీక్షలతోనే చిన్నారులకు సంరక్షణ

ఆర్‌బీఎస్‌కే పథకం కింద విద్యార్థులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలతో పూర్తి సంరక్షణ చేకూరుతుంది. ప్రభుత్వం చిన్నారుల కోసం ఉచితంగా పాఠశాలల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తుంది. చిన్నారులు అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. ఏటా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, దంత, చెవితో పాటు అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. వర్షాకాలంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నాం.

- చింతల శంకర్, వైద్యాధికారి



3న ఏడుపాయల జాతరకు వేలం పాట

పాపన్నపేట: ఏడుపాయల్లో ఈ నెల 3న మాఘ అమావాస్య, ఏడుపాయల జాతరకు సంబంధించి వివిధ హక్కులు పొందడానికి వేలం పాట నిర్వహిస్తున్నట్లు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఈవో వెంకటకిషన్‌రావు వెల్లడించారు. గతంలో నిర్వహించిన వేలంలో సరియైన ధర పలుకక పోవడమే కాకుండా వివిధ కారణాలతో వాయిదా పడ్డ జాతరలో తలనీలాలు పోగు చేసుకునే హక్కు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు, దేవస్థాన ప్రాంగణంలో టెంట్లు, వంట పాత్రలు భక్తులకు సరఫరా చేసే హక్కును వేలం వేయనున్నట్లు వారు పేర్కొన్నారు. 3న మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించే ఈ వేలం పాటల్లో దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం పాట దారులు హాజరు కావాల్సిందిగా వారు సూచించారు.

యూసూఫ్‌పేట భజన మండలికి టీటీడీ ఆహ్వానం

పాపన్నపేట: మండల పరిధిలోని యూసూఫ్‌పేట గ్రామానికి చెందిన 16 మంది భజన మండలి సభ్యులకు ఈ నెల 2న తిరుపతికి హాజరు కావల్సిందిగా టీటీడీ కార్యాలయం నుంచి సమాచారం అందినట్లు యూసూఫ్‌పేట భజన మండలి అధ్యక్షుడు సత్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు తమతో పాటు ఉపాధ్యక్షుడు ఉప్పరి బాలనర్సింహులు, ప్రధాన కార్యదర్శి బోల భూమయ్య, కోషాధికారి హన్మంతు, కార్యదర్శి లక్ష్మయ్య, రమేశ్, వీరేశం, విఠల్, శ్రీరాం నారాయణ, ఆంజనేయులు, విశ్వనాథం, బోల కృష్ణతో పాటు మొత్తం 16 మంది తిరుమలకు తరలివెళ్లినట్లు సత్యనారాయణ వివరించారు.

టీపీఆర్టీయూ క్యాలండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్

మెదక్, నమస్తే తెలంగాణ: టీపీఆర్టీయూ ఉమ్మడి మెదక్ జిల్లా 2018 సంవత్సరం క్యాలండర్, డైరీని సోమవారం డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, టీపీఆర్టీయూ సంగారెడ్డి, మెదక్ జిల్లాల అధ్యక్షుడు అమరకుల లచ్చిరెడ్డి, సంజీవయ్య, నాయకులు కృష్ణారెడ్డి, సంజీవ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, హైదర్‌హుస్సేన్, గోపాల్ పాల్గొన్నారు.

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

వెల్దుర్తి: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడు, పక్షపాతి అని వెల్దుర్తి పట్టణ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటరమణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన నూతన తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ కృషితో యావత్ దేశంలోనే ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు.

ఉత్తమ రైతు కిషన్‌కు ఘన సన్మానం



సుస్థిర వ్యవసాయం చిత్రపటంతో రైతు కిషన్



రైతు కిషన్‌ను సన్మానిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

రామాయంపేట: సుస్థిర వ్యవసాయంలో జిల్లాకే వన్నె తెచ్చిన రామాయంపేట మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కిషన్‌ను హైదరాబాద్ నగరంలోని వ్యవసాయ శాఖ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని పరంపరాగత్ కృషి వికాస్ యోజనా ఆధ్వర్యంలో 30 జిల్లాల రైతులను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఒకే వేదికపై 30 జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులకు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతు కిషన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా సేంద్రియ ఎరువులపై రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలిస్తు ప్రజలను రైతులను చైతన్యపరుస్తున్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పరుశరాంనాయక్ పిలుపు మేరకు నగరంలో వ్యవసాయ శాఖకు తరలివెళ్లి అధికారులకు అవగాహన కల్పించారు. దీంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు కిషన్‌ను ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసినట్లు రామాయంపేట రైతు కిషన్ విలేకరులతో సోమవారం తెలిపారు.

తునికి నల్లపోచమ్మ ఆలయంలో భక్తుల కిటకిట



కౌడిపల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల నల్లపోచమ్మను సోమవారం ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని స్థానిక జడ్పీటీసీ సార యాదమ్మరామాగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ చల్ల మల్లేశం, ఆలయ ధర్మకర్తలు రమేశ్‌గుప్తా, కల్లూరి సంజీవులు, లింగం గౌడ్‌లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

దేశానికే ఆదర్శంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ : డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం నారాయణఖేడ్ మండలం నిజాంపేట గ్రామంలో 80 డబు ల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడా రు. నిరుపేదల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ సం పన్నుల మాదిరిగా నిరుపేదలు సకల సౌకర్యాలు గల సొంతిల్లు కలిగి ఉండాలనే ఆకాంక్షతోనే ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. నియోజకవర్గంలో 1400 ఇండ్ల నిర్మాణానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ మోహన్, పీఆర్ ఏఈ మొగులయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.ఏ.బాసిత్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, నాయకులు జగదీశ్‌చారి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సింగూర్‌లో నయా జోష్

- సందడి చేసిన పర్యాటకులు
- మందు,విందులతో కాలక్షేపం
- సౌండ్‌లు ఏర్పాటు చేసి యువత కేరింతలు
- గుడారాలు,వాహనాలతో జాతరను తలపించిన సింగూర్ డ్యామ్

పుల్కల్: నూతన సంవత్సరం సందర్భంగా సింగూర్ ప్రాజెక్టు వద్ద పర్యాటకులు సందడి చేశారు. డ్యామ్‌కు ఉదయాన్నే చేరుకున్న పర్యాటకులు విందు వినోదాలతో కాలక్షేపం చేశారు. సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు, జోగిపేట, జంటనగరాల నుంచి ప్రత్యేక వాహనాల్లో వచ్చిన పర్యాటకులు టెంట్లు వేసుకుని విందు వినోదాలతో ఉత్సాహంగా గడిపారు. యువత డీజేలు పెట్టుకుని తీన్మార్ డ్యాన్స్‌లతో ఆనందంగా గడిపారు .ప్రాజెక్టు వద్ద ఎక్కడ చూసినా గుడారులు, టెంట్లు దర్శనమిచ్చాయి. ప్రాజెక్టు వద్ద పోలీసుల పహారా లేకపోవడంతో పర్యాటకులు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగింది. మరి కొందరు బోట్‌పై షికారు చేశారు. నూతన సంవత్సరం తొలిరోజు గడపటానికి పర్యాటకులు సింగూర్ ప్రాజెక్టునుకు ఉదయం ఎనిమిది గంటల వరకే చేరుకున్నారు. సంగారెడ్డి,జోగిపేట, జహీరాబాద్, పటాన్‌చెరు, సదాశివపేట, హైదరాబాద్ నుంచి టూరిస్టు బస్సుల్లో, ప్రైవేట్ వాహనాల్లో వచ్చిన పర్యాటకులు డ్యామ్ పరిసర ప్రాంతాల్లో గుడారాలు, టెంట్లు వేసుకున్నారు. పర్యాటకులు స్వయంగా వంటకాలను తయారు చేసుకుని విందువినోదాలతో గడిపారు. పోలీసులు ఎలాంటి ఆంక్షలు విధించకపోవడంతో పర్యాటకులు మందు, విందులతో కాలక్షేపం చేశారు. నూతన సంవత్సర సంబురాల కోసం ప్రాజెక్టు వద్ద ఇరవైకి పైగా బెల్టు షాపులు వెలిశాయి. ప్రతి హోటల్‌లో చాయ్‌తో పాటు మద్యం అమ్మకాలు జరిపారు. సందట్లో సడేమియా లాగా కొందరు కర్ణాటక మద్యం కూడా అమ్ముతున్నారని మద్యం ప్రియులు తెలిపారు. యువత డీజేలు ఏర్పాటు చేసి డ్యాన్స్‌లు చేశారు.



సెల్ఫీ దిగుతున్న కుటుంబం



నూతన సంవత్సరం వేడుకల్లో యువకుల నృత్యాలు

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com

SENIOR INTER

విజేత

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x}) = \frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $= (\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2} = N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V $= \frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\textbf{Standard Deviation}}{\textbf{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M $= (\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 - 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is

M. D $= \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V $= \frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V $= \frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30-40	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma f_i d_i^2}{N} - \left(\frac{\Sigma f_i d_i}{N}\right)^2\right] =$

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i = 3+5+9+5+4+3+1 = 30$ and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+ 32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i(x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma f_i(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చుడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. క్రైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్విక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)




మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.

8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్విక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఎవైనె ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఎంపీపీ రాంగారి ఇందిర

అల్లాదుర్గం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్ర భుత్వం కృషి చేస్తుంది. ప్రాజెక్టుల నిర్మాణాంతో పాటు మిషన్ కాకతీయ ద్వారా జలవనరులను పునరుద్ధరిస్తుందని అల్లాదుర్గం ఎంపీపీ ఇందిర పేర్కొన్నారు. సాగు నీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.త్వరలోనే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీటి అందజేయనున్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందిస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

క్యాలండర్ ఆవిష్కరణ



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న సుతారి సంఘం నాయకులు

మెదక్, నమస్తే తెలంగాణ : మెదక్ పట్టణ హనుమాన్ సుతారి సంఘం క్యాలండర్‌ను సోమవారం సుతారి సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాందేవ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయాదవ్, పెంటయ్య, నాయకులు నగరం మల్లేశం, యాదగిరి, పాల్గొన్నారు.

నూతన సంవత్సర నయా జోష్



గిరిజన వసతి గృహంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న జిల్లా అధికారి కోటాజీ

కొత్త ఆశలు, ఆలోచనలతో వచ్చిన నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు ఘనస్వాగతం పలికారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలుపుకున్నారు. మిఠాయిలు తినిపించుకున్నారు.జిల్లా కేంద్రంతో పాటు మండలంలో, గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.2017 సంవత్సరానికి వీడ్కోలు, 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను నిర్వహించుకున్నారు. ఆదివారం రాత్రి పటాకులు పేలుస్తూ, కేక్‌లను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుని నూతన సంవత్సర వేడుకలు అంగరంగా వైభవంగా జరుపుకున్నారు.సోమవారం ఉదయం నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఇంటి ముందు ముగ్గులు వేశారు.



అల్లాదుర్గం: కేక్‌కట్ చేస్తున్న చిన్నారులు



రేగోడ్: డ్యాన్సులు చేస్తున్న యువకులు



చిన్నశంకరంపేట: కేకును కట్ చేస్తున్న టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు



ఆర్డీవో క్యాంప్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఆర్డీవో కుటుంబ సభ్యులు



కోదండ రామాలయంలో భక్తులు సందడి



సత్యసాయి మందిరంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

వాసవీ, వనితాక్లబ్ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న నూతన కార్యవర్గం

మెదక్, నమస్తే తెలంగాణ: మెదక్ వాసవీ, వనితా క్లబ్‌ల నూతన కార్యవర్గం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక వాసవీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 2018 సంవత్సరానికి గాను వాసవవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా కాముని రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, కోశాధికారిగా శ్రీనివాస్, వనితా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా కాముని రుక్మిణి, ఐత స్వరూప, కోశాధికారిగా వసంతలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ గంజి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు పురం వెంకటనారాయణ, శివనంది నారాయణ, పుండరీకం కొండ శ్రీనివాస్, మచ్చేంద్రనాథ్, రాగి వనజ, వింధ్య, సంతోషి, శంకర్ పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

మెదక్ మున్సిపాలిటీ :బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పుతుందని ఎంవైఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్‌మాదిగ అన్నారు. సోమవారం మెదక్‌లోని ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మాల మాదిగల ఉప కులాల షెడ్యూల్ కులాల ఏబీసీడీ వర్గీకరణ బిల్లు చట్టం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్, సిద్ధిరాములు, యాదగిరి, రమేశ్, మధు, శంకర్, మల్లేశం, క్రాంతికుమార్, శివశంకర్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శాంతిభద్రతలకు అందరూ సహకరించాలి



ఎస్‌ఐ మహ్మద్‌గౌస్

అల్లాదుర్గం:కొత్త సంవత్సరంలో అందరికీ శుభం కలుగాలని,శాంతిభద్రతల పరిరక్షణకూడా అందరి బాధ్యత అని అల్లాదుర్గం ఎస్‌ఐ మహ్మద్ గౌస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పండుగలు,వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.నేరాల సంఖ్య తగ్గిందన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,అనుమానం కలిగే వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తేలేదన్నారు.చట్టానికి అందరూ సమానమే అని అన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గీత కార్మికుల అభివృద్ధి

దుబ్బాక,నమస్తే తెలంగాణ: టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కల్లుగీత కార్మికులకు ప్రయోజనం చేకూరిందని గౌడసంఘం జిల్లా నాయకులు, దుబ్బాక ఏఎంసీ వైస్ చైర్మన్ పోలబోయిన నారాగౌడ్ అన్నారు. సోమవారం దుబ్బాకలో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో కల్లు గీత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గీత కార్మికుల అభివృద్ధికోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు మరిచిపోలేనివన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

హత్నూర: పశువులకు సోకే గాలి కుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని హత్నూర మండల పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన హత్నూరలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వచ్చే గాలి కుంటు వ్యాధిని అరికట్టడం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తుందన్నారు. అందులో భాగంగానే ఉచితంగా టీకా మందులు గ్రామాల్లో పశువులకు వెయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా గాలికుంటు వ్యాధిపై రైతులకు పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నరు.



పుశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

ఘనంగా నర్సారెడ్డి జన్మదిన వేడుకలు

తూప్రాన్, నమస్తేతెలంగాణ : రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ చైర్మన్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు తూప్రాన్‌లో ఘనంగా జరిగాయి. టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు

మనోహరాబాద్‌లో.....

మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ చైర్మన్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడినర్సారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జావెద్ పాష, ఎరుకలి వెంకటేష్, కుమ్మరి శ్రీపాల్, వెంకట్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నర్సారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసిన టీఆర్ఎస్ నాయకులు.

విద్యార్థులకు.. 'కాస్మోటిక్' కానుక

- కాస్మోటిక్స్ కిట్ల పంపిణీకి శ్రీకారం
- కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలకు వర్తింపు
- కిట్‌లో 15 రకాల వస్తువులు
- ఒక్కో కిట్ విలువ రూ.290

మెదక్, నమస్తే తెలంగాణ: కస్తూర్బాగాంధీ, ఆదర్శ (మోడల్) పాఠశాలల విదార్థులను ప్రభుత్వం మరింత ఆదుకొనే విధంగా ప్రణాళిక రూపొందించింది. పేద విద్యార్థులకు సర్కార్ మరోసారి తీపి కబురు అందించింది. విద్యార్థులకు అందజేస్తున్న కాస్మోటిక్స్ చార్జీలకు బదులుగా 15 రకాల వస్తువుల కిట్‌ను అందించేందుకు నిర్ణయం తీసుకుంది. గతంలో కాస్మోటిక్స్ కోసం ప్రతి విద్యార్థికి నెలకు రూ.50 అందించారు. కానీ నేడు ప్రభుత్వం కిట్‌లో రూ.290 విలువ చేసే 15 రకాల వస్తువులకు అందించనుంది. ప్రభుత్వం విద్య రంగానికి మూడేండ్ల కాలంలో అధిక ప్రాధాన్యం కల్పిస్తుంది. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని గురుకులాలు, కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేసింది. ఇందులో చదువుకొనే విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా వారికి ఎలాంటి సమస్యలు కలుగకూడదనే ఉద్దేశంతో విద్యా రంగంలో సమూల మార్పులు చేపడుతుంది. సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీ చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తుంది. నాణ్యమైన విద్యనందించే విధంగా చర్యలు తీసుకుంటుంది.

15 రకాల వస్తువులతో కిట్లు

ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థులకు ప్రభుత్వం అందించే రూ.50 కాస్మోటిక్స్ వస్తువులకు డబ్బులు సరిపోవడం లేదు. వాటి స్థానంలో రూ.290 విలువ చేసే 15 రకాలతో కూడిన కిట్లను విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి జిల్లాలో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. కొత్త సంవత్సర కానుకగా 15 రకాల వస్తువులతో కూడిన కిట్ బాక్స్‌లు విద్యార్థులకు త్వరలోనే చేరుతాయి. మొదటి విడుతలో కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు, తరువాత గురుకులాల్లో అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం పంపిణీ చేసే కిట్స్‌లో సబ్బులు, షాంపు, కొబ్బరినూనె, పౌడర్, బట్టల సబ్బులు, చేతులు శుభ్రం చేసుకొనేందుకు లిక్విడ్, రిబ్బన్లు, దువ్వెన, టూత్‌బ్రష్, దోమల కాయిల్స్, శానిటరీ నాప్‌కిన్స్, బొట్టుబిల్లలు, జుట్టుకు రబ్బర్లు వీటితో పాటు మరికొన్ని వస్తువులను ఇవ్వనున్నారు.

విద్యార్థులకు ప్రయోజనం

ప్రభుత్వం పంపిణీ చేసే కాస్మోటిక్ కిట్ల ద్వారా జిల్లాలోని 15 కస్తూర్బాగాంధీ, 7 ఆదర్శ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థులకు మొదటి దశలో ప్రయోజనం చేకూరుతుంది. గతంలో ప్రభుత్వం విద్యార్థులకు మూడు నెలలకు సంబంధించిన డబ్బులను ఒకేసారి చెల్లించింది. మూడు నెలలకోసారి చెల్లించే డబ్బులతో ఉపయోగం లేదని గ్రహించిన ప్రభుత్వం నేరుగా ప్రతి విద్యార్థికి 15 రకాల వస్తువుల కిట్టును అందజేసేందుకు ప్రణాళికను రూపొందించింది. త్వరలోనే విద్యార్థులకు వీటిని అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.


కస్తూర్బా గాంధీ విద్యాలయం

గురుకులాల మాదిరిగా కస్తూర్బా పాఠశాలలు

రాష్ట్రంలో మూడేండ్ల కాలంలో ప్రభుత్వం ప్రారంభించిన గురుకులాల మాదిరిగానే కస్తూర్బాగాంధీ విద్యాలయాలను మార్చుతుంది. గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను ఈ పాఠశాలల్లో కూడా అమలు చేస్తుంది. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం, నాణ్యమైన బోధన, వసతి సౌకర్యం, ఉచితంగా పుస్తకాల పంపిణీ, ట్రంకు పెట్టెలు, దుస్తువులు, కార్పెట్లు, వెచ్చని దుస్తువులు వంటివి పంపిణీ చేస్తుంది. విద్యార్థినులకు రక్షణగా మహిళా ఉపాధ్యాయులు రాత్రి సమయంలో అక్కడే బస చేయడం, ఆరోగ్య సంరక్షణ కోసం ఏఎన్ఎంను అందుబాటులో ఉంచుతున్నారు.

ఈనెల మొదటి వారంలో మంత్రి కడియం రాక

ఈనెల మొదటి వారంలో గజ్వేల్ కస్తూర్బాగాంధీ విద్యాలయంలో బాలికలకు కాస్మోటిక్ కిట్లను ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు విద్యా శాఖాధికారులు చర్యలు చేపడుతున్నారు. వచ్చే నెల 8న మంత్రి కడియం చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అధికారులు సమయత్తం అవుతున్నారు.





రోడ్డు ప్రమాదంలో వీఆర్‌వోకు తీవ్ర గాయాలు


వీఆర్‌వో మధు

వెల్దుర్తి: విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్న గ్రామ రెవెన్యూ అధికారి చెట్టును ఢీకొట్టగా తీవ్ర గాయాలు అయి ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. మండలంలోని మాసాయిపేట గ్రామ రెవెన్యూ అధికారి మధు కుమార్ శనివారం అర్ధరాత్రి వరకు తూప్రాన్‌లోని ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహించి ఆదివారం ఉదయం తన బైక్‌పై సూరారంలోని తన ఇంటికి వెళుతుండగా గండిమైసమ్మ సమీపంలో చెట్టును ఢీకొట్టాడు దీంతో తీవ్ర గాయాలు కాగా స్పందించిన ప్రయాణికులు సూరారం మల్లారెడ్డి దవాఖానకి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఐసీయూలో ఉంచి వైద్యులు చికిత్సను అందిస్తున్నారు. భూ రికార్డుల ప్రక్షాళన రికార్డులు పూర్తిచేసే క్రమంలో శనివారం తెల్లవారుజామూ వరకు విధులు నిర్వహించిన మధు నిద్రలేమితో ఇబ్బందికి గురై చెట్టును ఢీకొట్టవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గుండె పోటుతో వర్క్ ఇన్‌స్పెక్టర్ మృతి


శంకర్(ఫైల్)

మెదక్, నమస్తే తెలంగాణ/పాపన్నపేట: పాపన్నపేట మండలం అరికెల పంచాయతీ పరిధిలోని పోమ్లా తండాకు చెందిన ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఎం శంకర్(54) సోమవారం తెల్లవారు జామున మెదక్‌లో గుండె పోటుతో మృతి చెందాడు. ఇతడు గత కొన్ని సంవత్సరాలుగా ఘణపూర్ ఆనకట్టపై ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తుండేవాడు. ఇతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఇతడి మృతి పట్ల మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్‌నాయక్, ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శ నర్సింహులు, సంతాపం వ్యక్తం చేశారు.

సంతాపం తెలిపిన టీఎన్జీవో జిల్లా నాయకులు

నీటి పారుదల సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ మృతి పట్ల టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేడిశెట్టి శ్యాంరావు, నరేందర్, సహ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, జెల్ల సుధాకర్, నీటి పారుదల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య, మెదక్ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు బట్టి రమేశ్, ప్రభాకర్‌శర్మ తదితరులు సోమవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

ప్రమాదవశాత్తు కాల్వలో పడి మహిళ మృతి


యశోద మృతదేహం

మెదక్ రూరల్: ప్రమాదవశాత్తు సర్ధన గ్రామ శివారులో ఉన్న ఏటి కాలువలో బట్టలు ఉతికేందుకు వెళ్లిన మహిళ యశోద(28) కాలుజారి నీళ్లలో పడి నీట మునిగి మృతి చెందింది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బట్టలు ఉతికేందుకు వెళ్లిన యశోద ఎంతకు తిరిగి రాకపోవడంతో శివారులో వెతుకుతుండగా సోమవారం ఉదయం మృతదేహం లభించింది. పోస్టుమార్టం నిమిత్తం మెదక్ దవాఖానకు తరలించారు. మృతురాలికి భర్త గోపాల్, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మొబైల్ షాప్‌ల ఇష్టారాజ్యం

రామాయంపేట రూరల్: రామాయంపేటలో మొబైల్ షాప్‌ల నిర్వాహకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. దుకాణాల్లో అధిక ధరలకు సెల్ పోన్లు, మెమోరీ కార్డుల విక్రయాలతో పాటు ఎక్కువ మొత్తంలో నీలి చిత్రాలు అప్‌లోడ్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. రామాయంపేటలో సుమారు 15కు పైగా మొబైల్ దుకాణాలు ఉన్నాయి. అలాగే పరిమిత కాలం ఆఫర్ విషయంలో రీచార్జ్‌ల కోసం వెళ్తే గుర్తున్న వారికే తప్ప మిగత వారికి రీచార్జిలను సైతం చేయడం లేదు. ఈ విషయంలో కంపెనీ వారు తమ మొబైల్‌కు మేసేజ్ పంపారని వినియోగదారులు చెప్పినా సదరు షాపుల యజమానులు దాడులకు సైతం దిగుతున్నారు. ఈ మధ్య కాలంలో మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తిని దుకాణధారుడు చితకబాధిన సంఘటనలు సైతం ఉన్నాయి. ఈ విషయంలో తమకు ఎలాంటి న్యాయం చేయక పోవడంతో పాటు వారిపై చర్యలు తీసుకునే నాథుడే కరువయ్యాడని వినియోగదారులు బోరున విలపిస్తున్నారు.

ప్రజాసంక్షేమానికే నిరంతరం కృషి

కల్హేర్: సీఎంకేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ నారాయణఖేడ్ నియోజవర్గ ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా నా వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సోమవారం అన్నారు. మండలంలోని బీబీపేట పంచాయతీ పరిధి జమ్లాతండాకు ఎస్టీ ఎస్‌డీఎఫ్ కింద మంజూరైన రూ.40లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు. ఖానాపూర్(కే) బీబీపేటకు వెళ్లే రహదారి తండాకు వెళ్లే లింకు రోడ్డు 600 మీటర్ల పొడవు మంజూరుకాగా, దీంట్లో 300 మీటర్ల సీసీరోడ్డు, 300 మీటర్ల బీటీరోడ్డు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ తండాలను అభివృద్ధి పరిచేందుకు జనాభా ప్రాతిపదికన ప్రకారం తండాలకు ప్రత్యేక పంచాయతీ హోదా కల్పించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజవర్గంలోని సమస్యలను తెలుసుకుని ఒక్కొక్కటికి దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో, మంత్రి హరీశ్‌రావు అండదండలతో నియోజవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భానుబాయి, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రభుత్వ న్యాయవాది దేవీసింగ్ రాథోడ్, పార్టీ మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, నాయకులు అంజయ్యసాగర్, బాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగరాజులున్నారు.

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు...

మనూరు: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగల్‌గిద్ద మండల కేంద్రంలో ఎంఆర్సీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, గొర్రెల పంపిణీ కార్యక్ర మంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన మండలాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేవిధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. గొర్రెల పంపిణీ, కళ్యాణలక్ష్మి, పింఛన్లు ఏ ఒక్క అధికారులకు కూడా లంచానికి తావులేకుండా లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వా నిదేనన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని స్వచ్ఛ తెలంగాణగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గొర్రెల పంపిణీ ద్వారా గొల్ల కుర్మలకు స్థానికంగా ఉపాధి లభి స్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగణపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవిందర్‌నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రక్షాళన.. పరిపూర్ణం



- జిల్లాలో పూర్తయిన భూ రికార్డుల ప్రక్షాళన
- 9,04,337 సర్వే నంబర్లలో సర్వే పూర్తి
- మొత్తం భూ విస్తీర్ణం 6,61,722
- భూమి లేని ఖాతాలు 1,87,289
- పెండింగ్ సర్వే నంబర్లు 2,50,472



రైతులకు వన్‌బీ ఫారాలను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి (ఫైల్)



మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన జిల్లాలో దాదాపు వంద శాతం పూర్తయింది. ప్రభుత్వం నిర్దేశించిన గడువుకు రెండు రోజుల ముందే వందశాతం జిల్లాలో ఉన్న 9 లక్షల 4 వేల 337 సర్వే నంబర్లలో సర్వే పూర్తి చేశారు. అందులో 6 లక్షల 70 వేల 784 సర్వే నంబర్లు క్లియర్‌గా ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తేల్చారు. మొదట్లో భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం కొంత మందకొడిగా సాగినప్పటికీ రాష్ట్ర గవర్నర్ నరసింహన్ మెదక్ మండలం ఖాజిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పాషాపూర్ గ్రామాన్ని సందర్శించి నేరుగా రైతులతో మాట్లాడారు. రెండో విడుతలో ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ మీదుగా నారాయణఖేడ్‌లో భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో పాల్గొంటారని ప్రచారం జరిగినప్పటికీ వానలు పడడంతో కార్యక్రమం రద్దయింది. జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం విజయవంతం కోసం మంత్రి హరీష్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డిలు అధికారులతో సమీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇవ్వడం, కలెక్టర్ భారతిహోళికేరి ప్రత్యేక చొరువతో భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఆయా గ్రామాల్లో భూ రికార్డులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి రైతుల సమ్మతితో అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. కలెక్టర్ భారతిహోళికేరి ఎప్పటికప్పుడు రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 31 వరకు రికార్డుల ప్రక్షాళన జిల్లాలో అన్ని రెవెన్యూ గ్రామాల్లో పూర్తయినట్టు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 391 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు బృందాలుగా వెళ్లి భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. 10 రోజులకు ఓ గ్రామం చొప్పున ఎంపిక చేసుకొని పూర్తి స్థాయిలో రికార్డుల ప్రక్షాళన చేసి తుది జాబితాను ఆయా గ్రామాల్లో పంచాయతీ నోటీసుల వద్ద ఉంచారు. అన్ని గ్రామాల్లో రెవెన్యూ అధికారులు భూ రికార్డుల ప్రక్షాళన చేశారు. జిల్లాలో 6 లక్షల 61 వేల 722 ఎకరాల భూ విస్తీర్ణం ఉంది. భూ రికార్డుల ప్రక్షాళన ప్రారంభమైన నాటి నుంచి 391 గ్రామాల్లో పూర్తి చేశారు. 6 లక్షల 70 వేల 784 సర్వే నంబర్లు క్లియర్‌గా ఉన్నట్లు డీఆర్వో రాములు పేర్కొన్నారు. ఇందులో 1 లక్షా 87 వేల 289 సర్వే నంబర్లు భూమి లేని ఖాతాలుగా అధికారులు గుర్తించారు. పెండింగ్ సర్వే నంబర్లు 2 లక్షల 50 వేల 472 ఉన్నట్లు రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. కాగా వచ్చే ఏడాది నుంచి రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడులకు గాను వానాకాలం, యాసంగిలకు ఎకరానికి రూ.4 వేల చొప్పున రెండు పంటలకు రూ.8 వేలు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న విషయం తెలిసిందే. రికార్డుల ప్రక్షాళనలో తేలిన భూ లెక్కల ఆధారంగా రైతాంగానికి ప్రభుత్వం పెట్టుబడి అందిస్తుంది. గతంలో భూ రికార్డులు సరిగా లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఉత్పన్నమయ్యాయి. రైతుల సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.

పౌతి విరాసత్ (డెత్ పట్టాలు)

భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా 23,145 మంది రైతులకు పౌతి భూ యాజమాజ్య హక్కులు కల్పించారు. 3,780 మందికి పెండింగ్ మ్యుటేషన్స్ చేయగా, 99,371 మంది రైతులకు క్లారికల్ మిస్టేక్స్ (తప్పులు) సరిదిద్దారు. 35,143 మంది రైతులకు సంబంధించిన విస్తీర్ణంలో తేడాలు, మార్పులు చేసి సరిదిద్దారు. 4,103 మిస్సింగ్ సర్వే నంబర్లను గుర్తించారు. ప్రతి మండలంలో 4 నుంచి 5 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఇతరులు ఆక్రమించినట్లు ప్రాథమిక సర్వే ప్రకారం గుర్తించినట్లు తెలుస్తోంది. దాదాపు 800 నుంచి వెయ్యి ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అసైన్డ్ భూమి నిరుపేదలకే

జనవరి 3న భూ ప్రక్షాళనకు సంబంధించి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో అన్ని జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ యంత్రాంగంతో సమీక్ష ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ సమీక్షలో నిజమైన నిరుపేదల ఆధీనంలో ప్రభుత్వ భూమి ఉంటే వారికే కేటాయించాలన్న నిర్ణయం ప్రభుత్వం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా భూ రికార్డుల ప్రక్షాళనతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి సవరణలు, మ్యుటేషన్లు, మిస్సింగ్ సర్వే నంబర్లు, చిన్న చిన్న పహాణీల పొరపాట్లు సరిదిద్దేందుకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన ద్వారా చాలా సమస్యలు పరిష్కారమయ్యాయి.

వందశాతం ప్రక్షాళన



జిల్లాలో ఉన్న 9 లక్షల 4 వేల 337 సర్వే నంబర్లలో సర్వే పూర్తి చేశాం. ఇందులో 6 లక్షల 70,784 సర్వే నంబర్లు క్లియర్‌గా ఉన్నట్లు గుర్తించాం. దాదాపు జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన సర్వే పూర్తయింది. 23,145 మంది రైతులకు పౌతి భూ యాజమాజ్య హక్కులు కల్పించాం. 3,780 మందికి పెండింగ్ మ్యుటేషన్స్ చేయగా, 99,371 మంది రైతులకు క్లారికల్ మిస్టేక్స్ (తప్పులు) సరిదిద్దాం. 35,143 మంది రైతులకు సంబంధించిన విస్తీర్ణంలో తేడాలు, మార్పులు చేసి సరిదిద్దారు. 4,103 మిస్సింగ్ సర్వే నంబర్లను గుర్తించాం.

- రాములు, డీఆర్వో






నర్సాపూర్: వేడుకల్లో పాల్గొన్న బీవీఆర్ఐటీ విద్యార్థినులు


మెదక్: కేక్ కట్ చేస్తున్న ఎస్పీ చందనదీప్తి

'నూతనో' త్సాహం

మెదక్, నమస్తే తెలంగాణ: కొత్త ఆశలు, ఆలోచనలతో నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో కేక్‌లు కట్ చేసి ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మిఠాయిలు తినిపించుకున్నారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మెదక్ చర్చిలో అర్ధరాత్రి 12 గంటలకు యువకులు కేక్‌లు కట్ చేశారు. మెదక్ చర్చి, ఏడుపాయల వనదుర్గామాత ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. జిల్లా కేంద్రంలో సాయిబాబా ఆలయం, కోదండ రామాలయం, వేంకటేశ్వర దేవాలయం, అనాది హనుమాన్ తదితర దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు, కుంకుమార్చనాలు, అభిషేకాలు నిర్వహించారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చందనదీప్తి, ఏఎస్పీ నాగరాజు, మెదక్, తూప్రాన్ డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రాంగోపాల్‌రావు సిబ్బందితో కలిసి సోమవారం కేక్ కట్ చేశారు. మెదక్‌లోని గిరిజన వసతి గృహంలో విద్యార్థులతో కలిసి జిల్లా గిరిజన సంక్షేమాధికారి కోటాజీ, ఆర్టీవో నగేశ్ కేక్ కట్ చేశారు. మెదక్ ఆర్డీవో క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లోఆర్డీవో నగేశ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. సత్యసాయి మందిరంలో కేట్ కట్ చేశారు.

కిక్కిరిసిన మెదక్ చర్చి

మెదక్ చర్చి సోమవారం భక్తులతో కిక్కిరిసింది. నూతన సంవత్సరం తొలి రోజు కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు, పర్యాటకులు తరలివచ్చారు. చర్చి ప్రెసిబెటరీ ఇన్‌చార్జి రెవరండ్ రాబిన్‌సన్ భక్తులనుద్దేశించి దైవ సందేశం చేశారు. ప్రార్థనల్లో చర్చి పాస్టర్ దిలీప్, జాషువా కమిటీ సభ్యులు గెలెన్ చిత్తరంజన్, అరుణ్‌దయాల్, ఉదయ్‌కిరణ్, సాలోమాన్, సువన్‌డగ్లస్, శాంతికుమార్, సంశాన్‌సందీప్, గంట సంపత్, జాయ్‌ముర్రే పాల్గొన్నారు.

ఏడుపాయల్లో భక్తుల సందడి

పాపన్నపేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం ఏడుపాయల దుర్గాభవానీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం శుభప్రదంగా గడువాలని అమ్మవారిని మొక్కుకున్నారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసిన వారు సైతం అమ్మవారి ఆలయం ముందు పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన చేశారు. అమ్మవారిని మెదక్ ఆర్డీవో మెంచు నగేశ్ దర్శించుకున్నారు.


కొల్చారం: బీసీ హాస్టల్‌లో నూతన సంవత్సర వేడుకలు


చేగుంట: '2018' హెయిర్ స్టైల్


మెదక్: రామాలయంలో భక్తుల పూజలు



రామాయంపేట: ఎల్లమ్మ ఆలయం వద్ద భక్తుల సందడి


చేగుంట: ముగ్గేస్తున్న చిన్నారులు


పాపన్నపేట: భక్తులతో కిటకిటలాడుతున్న ఏడుపాయల


మెదక్: చర్చి ఎదుట జన సందోహం


తూప్రాన్: కేక్ కట్ చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి


పాపన్నపేట: ఏడుపాయల్లో భక్తజనం సందడి


పాపన్నపేట: దుర్గామాతను దర్శించుకుంటున్న ఆర్డీవో


వెల్దుర్తి: బస్వాపూర్ మల్లన్నగుట్ట వద్ద భక్తుల పూజలు


చిలిపిచెడ్: చాముండేశ్వరాలయం క్యూలైన్‌లో భక్తులు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి

లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్

వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

నర్సాపూర్

ntnews.com ntmedak.com

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కౌడిపల్లి: బంగారు తెలంగాణ రాష్ట్ర దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. కౌడిపల్లిలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో 10మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని భుజురంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అలాగే రానున్న రెండు నెలల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీళ్లను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ చిలుముల పద్మానరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ సున్నం సతీశ్, తహసీల్దార్ శ్రీశైలం, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, కోఆప్షన్ సభ్యులు రహీం, సర్పంచులు నర్సింగ్‌రావు, పాష, కిష్టమ్మసత్తయ్య పాల్గొన్నారు.

'హ్యాపీ న్యూ ఇయర్'

నర్సాపూర్,నమస్తేతెలంగాణ: నర్సాపూర్ పట్టణంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రాత్రి 12 గంటల తరువాత ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అర్ధరాత్రి వరకు మాంసం దుకాణాలు, బేకరీలు, మద్యం దుకాణాల వద్ద జనం సందడి కనిపించింది. కాగా నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు కేకును కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.

శివ్వంపేట: మండల పరిధిలోని శివ్వంపేటలో సోమవారం ప్రజలందరు కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి యువకులందరూ పటాకులు కాల్చుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో మహిళలందరు రంగు రంగుల ముగ్గులను వేశారు.

నర్సాపూర్ రూరల్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలంత పాత సంవత్సరానికి వీడుకోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. యువకులు ఆనందంతో నృత్యాలు చేశారు.

కొల్చారం: కొల్చారం మండలంలో నూతన సంవత్సర సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం దేవాలయాల్లో సందడి నెలకున్నది. కొల్చారంలోని జైన దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. అలాగే కొల్చారం బీసీ హాస్టల్ వార్డెన్ నాగరాజ్‌గౌడ్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసిన నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళ



కొల్చారం జైన దేవాలయంలో భక్తులు

చిలిపిచెడ్: చిలిపిచెడ్ పరిధిలోని ఆయా గ్రామాల్లో యువకులు నూతన సంవత్సరం ఉత్సవాలు నిర్వహించారు.

చాముండేశ్వరీ ఆలయంలో భక్తుల సందడి

చిలిపిచెడ్: చాముండేశ్వరీ ఆలయం నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి చాముండేశ్వరీ ఆలయానికి భక్తులు చేరుకొని మంజీరా నదిలో పుణ్యస్నానాలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఒడిబియ్యం, కుంకుమార్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

చురుగ్గా రోడ్డు మరమ్మతు పనులు

నర్సాపూర్,నమస్తేతెలంగాణ: గతుకుల రోడ్లకు మరమ్మతులు చేపట్టి, అవసరం ఉన్న చోట్ల నూతన రోడ్లను నిర్మించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని ప్రధాన రోడ్లు గతుకుల మయంగా మారడంతో రోడ్లను ఆధునీకరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల 26లక్షల రూపాయలను గతంలో మంజూరు చేసింది. పట్టణంలోని సంగారెడ్డి రూట్లో అంబేద్కర్ చౌరస్తా నుంచి సాజన్‌దాబా వరకు, తూప్రాన్ రూట్లో లయన్స్ భవనం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర పనులు చేపట్టారు. అధికారుల నిర్లక్ష్యం రోడ్డు మరమ్మతు పనులు గత కొన్ని నెలల కిందట ఆగిపోయాయి.

వర్షాలకు ధ్వంసమైన రోడ్లు..

గత వానాకాలంలో నర్సాపూర్ పట్టణంలో కురిసిన వర్షాలకు పట్టణంలోని కుంటలు, మురుగు కాల్వల ద్వారా వచ్చిన నీళ్లు పొంగిపొర్లాయి. రోడ్లపై రోజుల తరబడి నీరు పారడంతో ప్రధాన రోడ్లు అక్కడక్కడ దెబ్బతిన్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంగారెడ్డి మార్గంలో సైడ్ మురుగుకాల్వలు లేకపోవడంతో ఇప్పటి వరకు సమీపంలోని ఇండ్ల నుంచి వచ్చిన మురుగునీరు రోజుల తరబడి రోడ్డు పైనుంచి పారడం వల్ల రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది.



సంగారెడ్డి మార్గంలో రోడ్డు మరమ్మతులు



జేసీబీతో కొనసాగుతున్న పనులు

రెండు కిలోమీటర్ల మేర పనులు

ప్రస్తుతం పట్టణంలోని సంగారెడ్డి, తూప్రాన్ రూట్లో ఉన్న నాలుగు వరుసల స్థానంలోనే ఈ పనులు జరుగుతున్నాయి. అంబేద్కర్ చౌరస్తా నుంచి సాజన్‌దాబా వరకు రోడ్డుకు ఇరువైపులా సుమారు 700 మీటర్ల వరకు పనులు చేయనున్నారు. అలాగే అంబేద్కర్ చౌరస్తా నుంచి లయన్స్ భవన్ వరకు పనులు చేపట్టనున్నారు. పనులు బుధవారం నుంచి చురుగ్గా సాగుతున్నాయి. అయితే రోడ్డుకు ఇరువైపులా మురుగుకాల్వలు నిర్మించి రోడ్డు నిర్మిస్తే బాగుంటుందని లేకుంటే తిరిగి రోడ్డు ధ్వంసమయ్యే పరిస్థితి నెలకొంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

చిలిపిచెడ్: మండల పరిధిలోని సోమక్కపేట గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేస్తున్నట్లు చిట్కుల్ ఇన్‌చార్జి పశువైద్య అధికారి బి.వీరారెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేదుకు గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులను నిర్వహించి టీకాలను వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపాల మిత్ర సిబ్బంది దశరథ్, శంకర్, ఎస్‌వో అరవిందాచారి, రైతులు పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు

ఘనంగా మల్లికార్జున జాతర



ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

నర్సాపూర్ రూరల్: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శివ పంచాయతన సహిత శ్రీకేతకీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి జాతర రెండవ రోజు కొనసాగింది. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం సుప్రభాతసేవ, గురుపూజ, గోపూజ, గణపతి పూజ, దేవతాహ్వానం, రుద్రయాగం, పూర్ణాహుతి, సామూహిక సత్యనారాయణవ్రతాలు, బండ్ల ఊరేగింపు, తీర్థప్రసాదవితరణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, పురోహితులు హరిప్రసాద్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉర్సు

శివ్వంపేట : ఈ నెల 2నుంచి 4వ తేదీ వరకు శివ్వంపేట మండలంలోని గంగాయిపల్లి గ్రామ శివారులోని పాజిల్‌నగర్ అప్పగారి ఆశ్రమంలో 36వ ఆరాధన ఉర్సు జరుగనున్నట్లు ఆశ్రమ గురువు నసీరుద్దీన్ చిష్తీ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్సు వివరాలను వెల్లడించారు. ఈ నెల 2న సాయంత్రం 6గంటలకు గంధ ఆరాధన, గంధ లేపనం, 3న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు దీపారాధన, కవ్వాలి, పుష్పాలంకరణ, 4న ఉదయం 9గంటల నుంచి కవ్వాలి, వేదాంత హారతి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాలకు సిద్దిపేట ఆశ్రమ గురువు వస్తున్నారని తెలిపారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

హుస్నేల్లిలో బసవేశ్వరుడి విగ్రహావిష్కరణ



న్యాల్‌కల్: మండలంలోని హుస్నేల్లి గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి విగ్రహాన్ని కూడల సంఘం బసవ ధర్మం పీఠాధిపతి గంగామాతాజీ, ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామ శివారులోని మల్లన్న గుట్టకు చెందిన మల్లయ్యస్వామి మహారాజ్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బసవేశ్వరుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు.

కలెక్టర్‌కు వీఆర్వోల శుభాకాంక్షలు

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: వీఆర్‌వోల సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సంగారెడ్డిలో జిల్లా కలెక్టర్‌ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ మండలం వీఆర్‌వోల సంఘం అధ్యక్షులు సంజీవ్‌రావు, వీఆర్‌వోల సంఘం నాయకులు చంద్రప్పతో పాటు పలువురు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.



మూడేండ్ల చిన్నారిపై లైంగికదాడి

పటాన్‌చెరుటౌన్: మార్కెట్‌లో కాయగూరల కోసం వెళ్లిన మూడేండ్ల చిన్నారిపై లైంగిక దాడి జరిగిన సంఘటన రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రామచంద్రాపురం పట్టణం శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన ఓ చిన్నారి (3) ఆదివారం తన తల్లితో కలిసి పట్టణంలో జరిగే సంతకు వెళ్లింది. ఈ క్రమంలో తన కూతురు కనిపించకపోవటంతో కంగారు పడిన బాలిక తల్లి వెంటనే ఇంటికి చేరుకుని భర్తకు విషయం తెలిపి, అన్నిచోట్లా వెతికారు. ఆచూకీ దొరకక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కేసు నమోదైన గంటకే ఆ పట్టణంలోని బీహెచ్‌ఈఎల్ ఆర్టీసీ డిపోనుంచి కొందరు ఫోన్‌చేసి చిన్న అమ్మాయి ఏడుస్తుండగా శ్రీనివాస్ (45) అనే వ్యక్తి ఎత్తుకొని వెళుతున్నాడని, చూడగా చిన్నారి శరీరం నుంచి రక్తం కారుతుందని, అతడిని పట్టుకున్నట్టు పోలీసులకు తెలిపారు. అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులో తీసుకుని, చిన్నారిని చికిత్స నిమిత్తం నీలోఫర్ దవాఖానకు తరలించారు. నిందితుడు అమీన్‌పూర్ గ్రామం ఇసుకబాయికి చెందిన నేర చరిత్రగల వ్యక్తని, గతంలో వాచ్‌మెన్‌గా చేసి ప్రస్తుతం జులాయిగా తిరుగుతున్నట్లు గుర్తించామన్నారు. నిందితుడు ప్రస్తుతం తమ అదుపులో ఉన్నాడని ఇన్‌స్పెక్టర్ భాస్కర్ తెలిపారు.

పేదల సొంతింటి కల నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యం

శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ సోలిపేట రామలింగారెడ్డి



డబుల్ బెడ్‌రూంలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దుబ్బాక,నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక మండలం పర్శరామ్‌నగర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూంలను ఎమ్మెల్యే పరిశీలించారు. 90శాతంపైగా నిర్మాణ పనులు పూర్తికావటంతో త్వరలోనే లబ్ధిదారులతో గృహప్రవేశం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఏర్పాట్లపై పార్టీ నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. ఆనంతరం ఆయన మాట్లాడు తూ... డబుల్ బెడ్‌రూంల నిర్మాణాలలో తెలంగాణ రాష్ట్రంలోనే దుబ్బాక నియోజకవర్గం ముందు ఉండటం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో మరో వెయ్యి ఇండ్లు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలను అందిస్తామన్నారు. ఇందులో ఏలాంటి రాజకీయాలకు తావుండదన్నారు.. గ్రామీణ ప్రజల అభివృద్ధికోసం ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక జడ్పీటీసీ గౌతమీమహేశ్ పాల్గొన్నారు.

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ మెగా మేళా

సంగారెడ్డి టౌన్ : ఈ నెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఫ్రీ సిమ్ ఆఫర్‌తో బీఎస్ఎన్ఎల్ మొబైల్ మెగామేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ పి.సీతారామరాజు తెలిపారు. ఈ మెగామేళాలో బీఎస్ఎన్ఎల్ నూతనంగా ప్రవేశపెట్టిన మొబైల్ ప్లాన్-186 (28రోజుల పాటు అన్‌లిమిటెడ్ ఎస్‌టీడీ/లోకల్ కాల్స్, అన్‌లిమిటెడ్ డాటా, 1000ఎస్ఎంఎస్‌లు ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్లాన్ కాలపరిమితి 180 రోజుల పాటు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ఈ మేళా సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలోని అన్ని ముఖ్య కేంద్రాలు, మండల, బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మునిపల్లి: మండల పరిధిలోని బుసారెడ్డిపల్లికి అనుబంధ గ్రామమైన మల్లారెడ్డిపేటలో సోమవారం నూతన ముదిరాజ్ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బంటు మొగులయ్య, ఉపాధ్యక్షుడిగా బంటు నగేశ్, ప్రధాన కార్యదర్శి ప్యాట రాములు, కోశాధికారి పుట్ల దుర్గేశ్, సలహాదారుడిగా ప్యాట మొగులయ్య, సభ్యులుగా పీచారాగడి అశోక్, ఈర్లపల్లి రాజులతో పాటు మరికొంత మందిని ముదిరాజ్ నూతన కమిటీలో ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన గ్రామ అధ్యక్షుడు బంటు మొగులయ్య మాట్లాడుతు ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానన్నారు. ముదిరాజ్‌లకు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మల్లారెడ్డిపేట గ్రామస్తులు, నూతనంగా ఎన్నుకున్న సంఘం సభ్యులు పాల్గొన్నారు.






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

తూప్రాన్

ntnews.com ntmedak.com

తూప్రాన్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్‌నంబర్లు

1. తూప్రాన్ – 9985099418
2. రామాయంపేట – 9440020503
3. చేగుంట – 7730058500
4. వెల్దుర్తి – 9908558556
5. రామాయంపేటరూరల్ –9440952406
6. మనోహరాబాద్ –9010734002

నేడు విద్యుత్‌కు అంతరాయం

రామాయంపేట: నేడు రామాయంపేట,నిజాంపేట మండలాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు రామాయంపేట ఏఈ ప్రశాంత్ కుమార్ తెలిపారు.సోమవారం తన కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. రెండు మండలాల విద్యుత్ కేంద్రాల్లో 130కేవీ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని తెలిపారు.

ఏడు గ్రామాల్లో వందశాతం ఇంటి పన్నులు

చేగుంట: మండంలోని 7గ్రామాల్లో వందశాతం,చేగుంటలో 98 శాతం,నార్సింగిలో 75శాతం ఇంటి పన్నులు వ సూలు చేయడం పూర్తి అయినట్లు చేగుంట ఈవోపీఆర్డీ ఉ మాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి కావాలంటే ఇంటి పన్నులు వసూలు కావల్సిన అవసరం ఉందన్నారు. చేగుంట, నార్సింగి మండలాల్లో ఇంటి పనుల వసూలపై ప్రత్యేక స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. చేగుంట మండలం పోతాన్‌పల్లి, చిట్టోజిపల్లి, ఇబ్రహింపూర్, పులిమామిడి, కసాన్‌పల్లి, చెట్లతిమ్మాయిపల్లి, పోలంపల్లి గ్రామాల్లో వందశాతం ఇంటి పన్నుల వసూలు పూర్తయ్యాయి. పన్నుల వసూలుకు కృషిచేసిన గ్రామ సర్పచ్‌లకు,పంచాయతీ కార్యదర్శులను సిబ్బందిని, ఎంపీడీవో అనిల్‌కుమార్, ఈవోపీఆర్డీ ఉమాదేవి ప్రత్యేకంగా అభినందించారు. త్వరలోనే మరికొన్నిగ్రామాల్లో వందశాతం ఇంటి పన్నులు పూర్తియే విధంగా పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు కృషి చేస్తున్నట్లు ఉమాదేవి తెలిపారు.



వసూలు చేస్తున్న చేగుంట ఈవో భిక్షపతి,గ్రామ పంచాయతీ సిబ్బంది

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

- కిటకిటలాడిన ఆలయాలు
- మద్యం షాపు వద్ద బారులు

తూప్రాన్, నమస్తేతెలంగాణ: నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేస్తు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ నృత్యాలు చేశారు. స్వీట్, మద్యం షాపులు కిక్కిరిసిపోయాయి.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

నూతన సంవత్సరం ఆరంబాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. తూప్రాన్‌లోని శివాలయం, సాయిమందిరం, గీతా మందిరాలకు భక్తుల భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకోని ప్రదర్శనలు చేశారు.

చేగుంటలో

చేగుంట: నూతన సంవత్సర వేడుకలను చేగుంట,నార్సింగి మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు. చేగుంటలో పోలీసుల ఆధ్వర్యంలో ఎస్ఐ సత్యనారాయణ కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు.

కిటకిటలాడిన ఆలయాలు

నూతన సం వత్సరం సందర్భంగా చేగుంటలోని శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి ఆయలంలో వివిధగ్రామాలకు చెందిన భక్తులు తెల్లవారుజామునుంచే ప్రత్యేక పూజలుచేశారు. ఉల్లితిమ్మాయిపల్లిలోని రాజరాజ్వేరీ ఆలయంలో శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు చేశారు.కర్నాల్‌పల్లి శ్రీరేణుక ఎల్లమ్మ ఆయం, శ్రీషిర్డీ భక్తఆంజయనేయ స్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు దర్శించుకున్నారు.

నూతన సంవత్సరంను పురస్కరించుకొని చేగుంటకు చెందిన ఓ యువకుడు తన తలగుండుపై 2018 సంవత్సరాన్ని కొట్టించుకోని తన అభిమానాన్ని చాటుకున్నాడు.

కులమతాలకు అతిథంగా న్యూఇయన్‌ను జరుపుకోవాలని చేగుంట ఎంపీపీ అల్లిరమ అన్నారు. బీ కొండాపూర్‌లోని చర్చిలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.

రామాయంపేటలో

రామాయంపేట: సోమవారం నిజాంపేట ఎల్లమ్మ ఆలయంలో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.శ్రీ వేంకటేశ్వరస్వామి,దత్తాత్రేయ, సాయిబాబా, మహంకాళి మాత,రాజరాజేశ్వరీ ఆలయాలతో పాటు నిజాంపేట,నందిగామ, కల్వకుంట, రాయిలాపూర్ గ్రామాల్లోని మహిళలు పూజా కార్యక్రమాలను చేపట్టారు. చల్మెడలోని తిరుమలనాథ దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

రామాయంపేట, నిజాంపేట మండలాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రామాయంపేట ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి పట్టణాధ్యక్షుడు పుట్టి యాదగిరిలు అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాకర్షక పథకాలను ప్రవేశపెడుతున్నారని వాటన్నింటిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.

రామాయంపేట రూరల్: రామాయంపేటలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.2018 సంవత్సరానికి వెల్‌కమ్ చెబు తూ రంగులు వేశారు.

వెల్దుర్తిలో

వెల్దుర్తి: ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే కేక్‌ల కోసం బేకరీలు, మాంసం దుకాణాల వద్ద సందడి నెలకొంది. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బస్వాపూర్ మల్లన్నగుట్ట, వెల్దుర్తి గోనెమైసమ్మ, మాసాయిపేట సాయిబాబా, రుక్మిణీ పాండురంగస్వామి, దామరంచ విఠలేశ్వర, శెట్టిపల్లి వీరభద్రస్వామి,కుకునూర్ రామాలయాల వద్ద భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు.



రామాయంపేట: పద్మశాలి కాలనీలో మహిళల ముగ్గులు



చేగుంట: కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ అల్లిరమ



చేగుంట: వేడుకల్లో ఎస్ఐ సత్యనారాయణ



వెల్దుర్తి: వైన్స్ ఎదుట బారులు



చేగుంట: శివాలయంలో సంగమేశ్వరశర్మ



ఎంపీపీ దంపతులు



రామాయంపేట: ముగుల్లో నిమగ్నమైన మహిళలు



రామాయంపేట:నిజాంపేటలో ముగ్గులతో ఆడపడుచులు

కస్తూర్బాగాంధీ పాఠశాలకు

సోలార్ వాటర్ హీటర్ ట్యాంకులు

వెల్దుర్తి: రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రతతో కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాలికలు చల్లానీటితో ఇబ్బందులు పడుతున్నారని వేడినీటిని అందించాలనే లక్ష్యంగా ప్రభుత్వం సోలార్ వాటర్ హీటర్లను అందిస్తుంది. సోమవా రం పాఠశాలకు సోలార్ వాటర్ హీటర్ ట్యాం కులు, సోలార్ ప్లేట్లు, బిగించే సామాగ్రి వచ్చాయి. త్వరలోనే వాటిని బిగించి వేడినీటిని బాలికలకు అందించనున్నట్లు పాఠశాల ఎస్‌వో జ్యోత్స్న తెలిపారు. కాగా గత కొద్ది రోజుల క్రితం చేగుంట మండల కేంద్రంలో గురుకుల పాఠశాల ప్రారంభోత్సవానికి వచ్చిన డిప్యూటీ సీఎం, విద్యాశాఖా మంత్రి కడియం శ్రీహరి,భారీ నీటిపారుదలశాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావులను బాలికలకు వేడి నీటిని అందించాలని కోరగా స్పందించిన వారు సోలార్ వాటర్ హీటర్‌లను అందిస్తామని ప్రకటించిన కొద్ది రోజులకే నిధులను మంజూరు చేసి అందజేయడం గమనార్హం. తీవ్రమవుతున్న చలితో చన్నీటి స్నానాలను చే యలేకపోతున్నామని, జలుబు, జ్వరాలు వస్తున్నాయన్నారు. కష్టాలను గుర్తించిన ప్రభుత్వం సోలార్ వాటర్ హీటర్‌లను పంపిణీ చేయడంపై వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



సోలార్ వాటర్ హీటర్ బిగించేందుకు సిద్ధంగా సామాగ్రి

కుల వృత్తులకు మంచిరోజులు

రామాయంపేటరూరల్: ప్రత్యేక రాష్ట్రంలో కుల వృత్తులకు మంచి రోజులు వచ్చాయని రామాయంపేట టీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు సార్గు సత్యనారాయణ అన్నారు. సోమవారం రాయిలాపూర్‌లో ఆయన మాట్లాడారు. నేడు ప్రభుత్వం కుల వృత్తులను ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. దీంతో పొట్టకూటి కోసం పట్టణాలకు వలసలు వెళ్లిన వారు సైతం నేడు గ్రామాలకు వచ్చే సానుకూల పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చూసి ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. బీసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఎన్నటికీ మరవలేమన్నారు.



సత్యనారాయణ

నేడు ఇబ్రహీంపూర్‌లో ఉచిత వైద్యశిబిరం

చేగుంట: నేడు ఇబ్రహీంపూర్‌లో ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బెదరబోయిన నాగభూషణం పేర్కొన్నారు. చేగుంట మున్నూర్‌కాపు సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ పుష్పగిరి కంటి దవాఖాన,రోటరి క్లబ్ మేడ్చల్ వారి సహకారంతో ఇబ్రహీంపూర్ గ్రామంలో మంగళవారం ఉచితకంటి వైద్యశిబిరం నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందని కంటి జబ్బులకు సంబంధించిన వారు, చూట్టుపక్కగ్రామాల,పరసరాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగభూషణం కోరారు.

అయ్యప్ప ఆలయంలో మహాపడిపూజ



పూలతో అభిషేకం చేస్తున్న గురుస్వాములు

రామాయంపేట: రామాయంపేటలోని అయ్యప్ప ఆలయంలో మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయంలో గురుస్వామి డీబీఆర్ శంకరయ్య పడిపూజా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాలకు ఆలయ నిర్వాహకులు గురుస్వామి మండల వైస్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ నేతృత్వంలో పూజా కార్యక్రమాలను చేపట్టారు.అయ్యప్ప స్వామి 18 మెట్లకు పాటలు పాడుతూ భజనలు చేస్తు పూజలను నిర్వహించారు. అయ్యప్పకు పూలతో అభిషేకాలు, నెయ్యితో నైవేద్యాలు,మంగళహారతులు సమర్పించారు. అయ్య ప్ప మాలధారులు కళశాలతో అయ్యప్ప స్వామికి అభిషేకాలను చేశారు. పట్టణంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కార్పొరేట్‌కు దీటుగా

ప్రభుత్వ విద్యాలయాలు

- గురుకుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- విద్యార్థులతో కలిసి భోజనం.. పాఠశాలలోనే బస
- వేడినీటి సౌకర్యం కల్పిస్తానని హామీ

తూప్రాన్, నమస్తేతెలంగాణ : ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్చాలనే దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ ఉన్నారని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తూప్రాన్ టోల్ గేట్ వద్ద గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగులను తెలుసుకున్నారు. పాఠశాల వసతులు, భోజన సదుపాయాలు, మెనూ ప్రకారం భజనం వంటి విషయాలపై అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యంతో భోజనం, తాగు నీరు నాణ్యతపై ఆరా తీశారు. స్కూల్ యూనిఫాం, బూట్లు కాస్మొటిక్ చార్జీలపై అడిగితెలుసుకున్నారు. తెలంగాణ ప్రముఖుల వేషాధారణలతో కూడిన నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలు, 1954, 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమాలకు ముందు ఉద్యమాన్ని ఉవ్వెత్తున వెలిసేందుకు చేసిన ఉద్యమ ప్రణాళికపై అప్పటి తెలంగాణ కవులు, మేధావులు, ఉద్యమాకారులు, నాయకులైన నారాయణ కాళోజీ, కొమురంభీం, ప్రొఫెసర్ జయశంకర్‌సార్, మాజీ ప్రధాని, దివంగత పీవీ నర్సింహారావు, సుధాకర్‌రెడ్డిలు చేసిన ప్రసంగాలు, ప్రయత్నాలను వారి పాత్రలలో నటించి విద్యార్థులు చూపిన ప్రతిభను ఎంపీ విద్యార్థులను అభినందించారు. అర్ధరాత్రి 12 గంటల వరకు వారితోనే మాట్లాడి నూతనసంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలోనే రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాలయాల్లోనే చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులతో కలిసి నూతనసంవత్సర వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని చెప్పారు. వారు నిర్వహించిన తెలంగాణ ప్రముఖుల ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా అందని నాణ్యమైన విద్య నేడు ప్రభుత్వ విద్యాలయాల్లో అందిస్తున్నామని చెప్పారు. సన్న బియ్యంతో భోజన సదుపాయం వంటి పథకాలు విద్యార్థులకు ఓ వరం లాంటిదని చెప్పారు. విద్యార్థులు, వారి ఉన్నత విద్యకోసం ఎంతైనా ఖర్చుపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.



విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

విద్యార్థులకు వేడినీటి సౌకర్యం : ఎంపీ

గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ వారి ఇబ్బందులను తెలుసుకున్న ఎంపీ వారికి వేడి నీటితో స్నానం చేసేందుకు ఇబ్బంది ఉన్నట్లు గుర్తించారు. చలి కాలం కావడంతో స్నానం చేసేందుకు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి వేడి నీటి సైకర్యం కల్పిస్తానని హామీచ్చారు. హీటర్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తమకు స్థానిక నేతల ద్వారా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ సుమన, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీశైలంగౌడ్, నాయకులు సుధాకరరెడ్డి, రవీందర్‌గౌడ్, రాంమోహన్‌గౌడ్, పెంటాగౌడ్, కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి నిద్రిస్తున్న ఎంపీ

- రూ. 10 కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్
- శరవేగంగా కొనసాగుతున్న నిర్మాణం
- ఒకేభవనంలో పాఠశాలతో పాటు జూనియర్ కళాశాల..



దుబ్బాకలో సీఎం కేసీఆర్ చిన్ననాడు చదివిన బడి నూతన నిర్మాణ దృశ్యం

వడివడిగా

'సీఎం' బడి..!



బడి నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

దుబ్బాక టౌన్ : సీఎం కేసీఆర్ చిన్ననాడు చదువుకున్న పాఠశాల భవనం నూతనంగా నిర్మించబడుతున్నది. పాఠశాల భవనంతో పాటు జూనియర్ కళాశాలను ఒకే భవనంలో నిర్మించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. అందుకు అనుగుణంగా నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నాటికి భవన నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నిర్మాణ పనులు సాగుతున్నాయి. సీఎం కేసీఆర్ దుబ్బాకలోని ఇదే పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించారు. ఏండ్ల క్రితం నిర్మించిన పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పాఠశాలను నూతనంగా నిర్మించాలని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సంకల్పించారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకపోవడంతో పాఠశాల నిర్మాణానికి మొదటగా రూ.4.67 కోట్లను కేటాయిస్తూ అనుమతినిచ్చారు. జనవరి 11, 2016న సీఎం కేసీఆర్ దుబ్బాక పర్యటనలో పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న జూనియర్ కళాశాల భవనం కూడా శిథాలావస్థకు చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న సీఎం వెంటనే పాఠశాల భవనంతో పాటు జూనియర్ కళాశాలను కలిపి ఒకే భవనంలో అన్ని హంగులతో మోడల్ భవనంగా నిర్మించాలని అందుకు రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు దుబ్బాకలో ప్రకటించారు. అందుకు అవసరమైన భవనాన్ని పాఠశాల, ఇంటర్మీడియట్ విభాగాలు సంయుక్తంగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి నమూనాను తయారు చేసి ప్రభుత్వ అనుమతిని పొందారు. దీంతో పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలను ఒకే భవనంలో నిర్మించేందుకు రాష్ట్ర విద్యా మౌలిక వసతుల కల్పన సంస్థ విభాగం నిర్మాణ పనులను గెలెక్సీ నిర్మాణ కంపెనీకి అప్పగించారు. భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే రెండు అంతస్తుల స్లాబ్‌ల పనులు పూర్తయ్యాయి. భవనానికి కుడి వైపు జూనియర్ కళాశాల సముదాయం, ఎడమ వైపు ఉన్నత పాఠశాల సముదాయం ఉండేందుకు నిర్మాణం జరుగుతున్నది. నిర్మాణ పనులను రాష్ట్ర విద్యామౌలిక వసతుల కల్పన సంస్థ డిప్యూటీ ఈఈ చందిరి శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అత్యాధునిక హంగులతో దేశంలో ఎక్కడా లేని విధంగా మోడల్ పాఠశాలగా రూపుదిద్దుకోవాలన్న సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. ఉన్నత పాఠశాలకు అవసరమైన అధునాతనమైన విశాలమైన తరగతి గదులు, సమావేశ మందిరాలు ఏర్పాటుతో పాటు జూనియర్ కళాశాలకు తరగతి గదులు, ప్రయోగశాలలు, విద్యార్థులకు సౌకర్యవంతమైన ఫర్నీచర్ ఏర్పాటు చేసేందుకు వీలుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి(ఫైల్)

ఎమ్మెల్యే పర్యవేక్షణలో..

సీఎం కేసీఆర్ చిన్ననాడు చదువుకున్న పాఠశాల భవనం మోడల్ భవనంగా ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి పర్యవేక్షణలో నిర్మిస్తున్నారు. దుబ్బాక పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ వస్తున్నారు. మొదట్లో పనులు కొంత నెమ్మదిగా జరగడం పట్ల సంబంధిత కాంట్రాక్టర్‌పై ఒత్తిడి పెంచి పనుల్లో పురోగతిని పెంచారు. మంత్రి హరీశ్‌రావు సైతం దుబ్బాక పర్యటనల సందర్భంగా పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతున్నది.